ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 09.12.2024 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్ర శాసనసభ శీతాకాల సమావేశాలు ఈ ఉదయం ప్రారంభమయ్యాయి. తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుపై చర్చ అనంతరం సభ ఈనెల 16కు వాయిదా పడింది.
2. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని కొద్ది సేపటి క్రితం ఆవిష్కరించారు.
3. బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ పౌరసత్వం కేసులో హైకోర్టు ఆయనను దోషిగా నిర్ధారించి, 30 లక్షల రూపాయలు జరిమాన విధించింది.
4. గత పదేళ్లలో 5 కోట్లకు పైగా నకిలీ రేషన్ కార్డులను గుర్తించి, తొలగించినట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది.

**<u>అసెంబ్లీ:</u>**

ఈరోజు ప్రారంభమైన తెలంగాణ శాసనసభ శీతాకాల సమావేశాల్లో హైదరాబాద్‌లోని సచివాలయం ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుపై చర్చ అనంతరం సభ ఈనెల 16కి వాయిదా పడింది. ఈరోజు ఉదయం సభా సమావేశమైన వెంటనే తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభలో ప్రకటించారు. తెలంగాణ తల్లి ఇతివృత్తం విషయంలో విపక్షాల విమర్శల పై ముఖ్యమంత్రి స్పందిస్తూ... విగ్రహం సాంస్కృతిక, చారిత్రక ప్రాముఖ్యతను వివరించారు. ఈ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా ఆయన అన్ని రాజకీయ పార్టీలకు ఆహ్వానం పంపారు. అసెంబ్లీలో చర్చలో విగ్రహ ఏర్పాటుపై

సభ్యులు  పాల్గొని మద్దతు తెలిపారు. చర్చ అనంతరం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సమావేశాన్ని డిసెంబర్ 16కి వాయిదా వేశారు.

MSL

**ADD ASSEMBLY:**

డిసెంబర్ 9న తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవం జరపాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. 2009 ఇదే రోజున అప్పటి కేంద్ర హోం మంత్రి చిదంబరం  ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమవుతుందని ప్రకటించిన సందర్భంగా తెలంగాణ తల్లి అవతరణ దినం జరపాలని నిర్ణయించినట్లు అలాగే ఈరోజే కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధి జన్మదినం కూడా జరుపుకుంటున్నట్లు రేవంత్ రెడ్డి ప్రకటించారు.

**MSL**

**శ్రీధర్‌బాబు:**

రాష్ట్ర చరిత్ర  ,  సాంస్కృతిక వారసత్వానికి అద్దం పట్టేలా తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించినట్లు తెలంగాణ శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు ఈరోజు అసెంబ్లీకి తెలిపారు. తెలంగాణ తల్లి విగ్రహంపై చర్చ సందర్భంగా మంత్రి   మాట్లాడుతూ...  అసెంబ్లీ సమావేశాలకు బీఆర్ఎస్ గైర్హాజర్  అవడాన్ని  విమర్శించారు. విగ్రహం రూపకల్పనపై అర్థవంతమైన చర్చకు  రాకుండా పార్టీ ఎందుకు దూరంగా ఉందని ఆయన ప్రశ్నించారు. ఈ చర్చలో  రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలను,  రాష్ట్ర సాధన కోసం ఆరు దశాబ్దాల పాటు సాగిన పోరాటాన్ని గుర్తు చేసుకున్నారు. తెలంగాణ ప్రజల స్ఫూర్తిని ప్రతిబింబించేలా విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం తప్పును సరిదిద్దిందని సీతక్క అన్నారు.

MSL

**CPI:**

బీఆర్ఎస్ పార్టీ నాయకులు  శాసనసభకు హాజరైతే ప్రయోజనం ఉండేదని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు వ్యాఖ్యానించారు.   శాసనసభలో తెలంగాణ తల్లి విగ్రహం సంబురాలుగురించిన చర్చలో  సాంబశివరావు పాల్గొని మాట్లాడుతూ...  బిఆర్ఎస్ నాయకుల

ఆకాంక్షించిన మేరకు విగ్రహం తయారు కానప్పటికి కళాకారులు, కవులు, మేధావుల ఆలోచనలు, సూచనలు, సలహాలతో విగ్రహం రూపు దిద్దుకుందని అన్నారు.

**MIDDAY**
**STATUE:**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రజాపాలన విజయోత్సవాల ముగింపు సందర్భంగా ప్రభుత్వం ఈరోజు భారీ ఏర్పాట్లు చే సింది. ఈ సందర్భంగా కొద్ది సేపటి క్రితం హైదరాబాద్ సచివాలయం ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. విగ్రహావిష్కరణ, అనంతరం భారీగా బాణసంచా , డ్రోన్ షో , సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి. అనంతరం బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగించనున్నారు. ఈ సందర్భాన్ని గుర్తుండి పోయేలా చేసేందుకు సచివాలయం చుట్టూ జరిగే బహిరంగ సభకు పార్టీ కార్యకర్తలతో పాటు లక్ష మంది కి పైగా మహిళా స్వయం సహాయక బృందాల ( ఎస్హెచ్జి) సభ్యులను సమీకరించారు. మూడు రోజుల పాటు జరిగిన ఈ మహోత్సవం కాంగ్రెస్ అధినేత్రి , ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా ఈరోజు ముగుస్తోంది.

**SDP**

**PREZ-DAY:**

మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా రేపు కొత్త ఢిల్లీలో జాతీయ మానవ హక్కుల సంఘం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసం గిస్తారు. మానవ హక్కుల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం డిసెంబర్ 10న జరుపుకుంటారు. "మా హక్కులు , ఈనాటి మా భవిష్యత్తు అనే ఇతివృత్తంతో ఈ సంవత్సరం ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. మానవ హక్కులు కేవలం ఆశావహమైనవి మాత్రమే కాకుండా మెరుగైన భవిష్యత్తును సృష్టించేందుకు వ్యక్తులు , సంఘాలను శక్తివంతం చేయడానికి ఒక ఆచరణాత్మక సాధనం గా ఉపయోగపడతాయని ఈ ఇతివృత్తం స్పష్టం చేస్తోంది.

**NSD**

**BRS:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రముఖ వ్యాపారవేత్త అదానీల చిత్రాలతో వున్న టీ షర్టులు ధరించి అసెంబ్లికి వచ్చిన పలువురు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు సభలోకి ప్రవేశించకుండా అడ్డుకున్నారు. దీంతో ఉధృక్తత వాతావరణం నెలకొంది. తమను ఎందుకు అడ్డుకున్నారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు పోలీసులను ప్రశ్నించారు. బతుకమ్మ విగ్రహాన్ని తొలగించి తెలంగాణ తల్లి విగ్రహంలో అభయహస్తం తొలగించడం పట్ల బిఆర్ఎస్ నాయకులు అసెంబ్లీ ప్రధాన ద్వారం వద్ద నిరసన తెలిపుతూ... ఆందోళనకు దిగారు. దీంతో పోలీసులు తారక రామారావుతో సహా పలువురు పార్టీ శాసనసభ్యులు, శాసన మండలి సభ్యులను అదుపులోకి తీసుకున్నారు.

**మిడ్ డే**

**<u>హైకోర్టు ఫైన్:</u>**

పదేళ్ల  పాటు సాగిన పౌరసత్వ కేసులో తప్పుడు సమాచారం   ,  నకిలీ పత్రాలు  సమర్పించి వేములవాడ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ కోర్టును తప్పుదోవ పట్టించ   రాని అంటూ  తెలంగాణ హైకోర్టు  ఆయనను దోషిగా నిర్ధారించి,  30 లక్షల రూపాయల జరిమానా విధించింది. ఇందులో రమేష్ పై కేసు వేసిన    ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు    25 లక్షల రూపాయలు , హైకోర్టు లీగల్ సర్వీసెస్ అథారిటీకి    5 లక్షల రూపాయలు చెల్లించాలని ఆదేశించింది. ఒక నెలలోగా చెల్లింపులు పూర్తి చేయాలని హైకోర్టు ఆదేశించింది.

DESK

**<u>పెద్దపల్లి</u>**

పెద్దపల్లి జిల్లా మంథని మండలం చిల్లపల్లి గ్రామానికి అరుదైన గుర్తింపు లభించింది. ఉమెన్ ఫ్రెండ్లీ పంచాయతీ కింద జాతీయ స్థాయి అవార్డుకు జిల్లా నుంచి చిల్లపల్లి గ్రామాన్ని కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసింది. ఈ గ్రామానికి చెందిన మహిళలు స్వయం ఉపాధి ద్వారా వ్యాపారాలు నిర్వహిస్తూ అతికొద్ది కాలంలోనే ఆర్థికంగా విజయం సాధించి అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారుఅంతేకాకుండా మహిళా సంఘాలన్నీ ఒకే సంఘంగా ఏర్పడి అమ్మ ఆదర్శ

పాఠశాలకు మరమ్మతులు చేసి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. మహిళల ఐక్యతతోనే జాతీయ స్థాయిలో అవార్డు వచ్చిందని జిల్లా DRDA సహాయక ప్రాజెక్ట్ మేనేజర్ సంతోషం పద్మ మా ప్రతినిధి యంసాని సంతోష్ కు తెలిపారు.

సౌండ్ బైట్

పెద్దపల్లి, PTC

**KIRTI VARDHAN DPI:**

గత 10 ఏళ్లలో 5 కోట్ల నకిలీ రేషన్ కార్డులు గుర్తించి, తొలగించినట్లు ప్రభుత్వం తెలియజేసింది. న్యూఢిల్లీలో డిజిటల్ మౌళిక సదుపాయాలు, డిజిటల్ అనుసంధానంపై మీడియాను ఉద్దేశించి, కేంద్ర పర్యావరణ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ మాట్లాడుతూ ... నాలుగు కోట్లకు పైగా నకిలీ వంట గ్యాస్ కనెక్షన్లను తొలగించామని తెలిపారు. దేశం ఏడు లక్షలకు పైగా నకిలీ MGNREGA జాబ్ కార్డులను కూడా రద్దు చేసినట్లు మంత్రి వెల్లడించారు. ఉనికిలో లేని దాదాపు 30 లక్షల మంది లబ్ధిదారులను మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పరిధిలో గుర్తించి తొలగించామని, వ్యవసాయం, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ లో ఉనికిలో లేని రెండు కోట్లకు పైగా లబ్ధిదారులను గుర్తించామని కీర్తి వర్ధన్ సింగ్ వెల్లడించారు.

**NSD**

**యాదాద్రి భువనగిరి**

ఈనెల 11వ తేదీన నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమిషన ర్ జస్టిస్ షమీం అక్తర్ రానున్నట్లు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఈరోజు ఓ ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో వినతులను ఆయన స్వీకరించనున్నట్లు వెల్లడించారు. అందువల్ల ఎస్సీ కులాల సంఘాల నాయకులు అధిక సంఖ్యలో బహిరంగ విచారణకు హాజరై తమ వినతులు అందించాలని కోరారు.

PTC, యాదాద్రి

**ఆసిఫాబాద్ జిల్లా**

ఆసిఫాబాద్ జిల్లాలో గత పది రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కుశన రాజన్న డిమాండ్ చేశారు. జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్ కు వినతి పత్రం అందించారు. జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాల వలన రైతుల పంటలు చాలా దెబ్బ తిన్నాయనీ దీని వలన రైతులకు అపార నష్టం వాటిల్లిందని అన్నారు. రైతులను ప్రభుత్వమే అదుకొనేలా చర్యలు తీసుకోవాలని కోరారు.
PTC, ఆసిఫాబాద్

**ASHA:**

తమ జీతాలు పెంచాలని పలువురు ఆశా వర్కర్లు డిమాండ్ చేయడంతో హైదరాబాద్, కోటి వైద్య విద్యా డైరెక్టర్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వం తమ జీతాన్ని 18,000 రూపాయలకు పెంచాలని వారు డిమాండ్ చేస్తూ కార్యాలయం ముందు పెద్ద సంఖ్యలో ఆశా వర్కర్లు నిరసన ప్రదర్శనకు దిగా రు. ఈ సందర్భంగా జరిగిన ఘర్షణలో గాయపడిన ఆశా వర్కర్ సంతోషిణి ని, పోలీసులు ఉస్మానియా జనరల్ హాస్పిటల్ కి తరలించారు.

**SDP**

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 9TH DEC, 2024**
**SDP:HR (Released at 16:35) PAGE NO: 01**

**ASSEMBLY:** The winter session of the Telangana Legislative Assembly, which commenced today, was adjourned to December 16 after discussions on the installation of the Telangana Talli statue on the Secretariat premises, in Hyderabad. The session began at 1030 hours, with Chief Minister Revanth Reddy announcing the unveiling of the Telangana Talli statue. The Chief Minister addressed opposition criticisms regarding the concept of Telangana Talli, emphasising its cultural and historical significance. He also extended an invitation to all political parties to participate in the unveiling ceremony. Members of the Assembly engaged in a discussion on the installation of the statue and expressed their support

for the initiative. Following the discussion, Speaker Gaddam Prasad Kumar adjourned the session to December 16. MSL 11

**HC-FINE:** The Telangana High Court has dismissed the petition of Vemulawada BRS former MLA Chennamaneni Ramesh and expressed deep anger over misleading the court with false information and fake documents in a citizenship case that spanned over ten years. The court imposed a fine of 30 lakh rupees on Ramesh, directing him to pay 25 lakh rupees to his opponent, Adi Srinivas, MLA and Government whip and 5 lakh rupees to High Court Legal Services Authority. The High Court directed payments are to be completed within a month.DESK 7

**SRIDHAR BABU:** Telangana Legislative Assembly Affairs Minister Sridhar Babu informed the Assembly today that the Telangana Talli statue has been designed as a reflection of State's history and cultural heritage. During discussions on Telangana Talli statue, Minister Sridhar Babu criticised the BRS for abstaining from the Assembly session. He remarked that the party, instead of engaging in a meaningful discussion about the statue's design, chose to stay away. He urged BRS leaders to put politics aside for the day and participate in the unveiling ceremony as a gesture of unity. State Panchayat Raj Minister Seethakka recalled the aspirations of Telangana's four crore people and the six-decade-long struggle for Statehood. Seethakka added that the Congress government had corrected this by creating a statue that truly reflects the spirit of Telangana's people, BJP MLA Payala Shankar expressed his opinion that broader consultations with all political parties could have enhanced the decision-making process regarding the statue's design. MLA Pocharam Srinivas Reddy lauded the design of the Telangana Talli statue and called for calm and cooperation among all parties. MSL 15



**BRS:** A tense situation arose at the Assembly premises when BRS MLAs and MLCs were stopped by security personnel at the Assembly gate. The security personnel objected to the BRS representatives wearing T-shirts featuring photos of Adani and Chief Minister Revanth Reddy, sparking a heated argument. BRS working president one of the leaders, questioned the rationale behind the restrictions. Leading the protest Taraka Rama Rao and other BRS party MLAs raised slogans against the government, protesting their denial of entry into the Assembly and Council. They also criticised the alleged removal of Bathukamma and her symbolic "hand mark from the Statue. Police later intervened, detained the protesting leaders, and moved them away from the site. PN 10

**PREZ- DAY**: President Droupadi Murmu will address a program organised by the National Human Rights Commission in New Delhi tomorrow on the occasion of Human Rights Day. Human Rights Day is observed every year on 10th December. The theme for this year is "Our Rights, Our Future, Right Now". The theme emphasises that human rights are not just aspirational but also a practical tool for empowering individuals and communities to create a better future.NSD 6

**ADD ASSEMBLY:** Chief Minsiter also announced that Government has decided to celebrate officially December 9 as "Telangana Thalli Avatarana Dinotsavam" (day of birth of mother Telangana) every year. The day has been chosen as it was on December 9, 2009, former Union Home Minister P. Chidambaram announced late evening that the process for carving out separate Telangana will be initiated. It also coincides with the birthday of senior Congress leader Sonia Gandhi. MSL6

**STATUE:** Chief Minister Revanth Reddy unveiled the Statue of Telangana Thalli at the State Secretariat a while ago. This is part of the concluding ceremony of Praja Palana Praja Vijayotsavalu being held by the State government. Later a drone show and fireworks will be held. Chief Minister will also address a public meeting. To make the occasion memorable, the Congress leadership has decided to mobilised one lakh SHG members besides party workers for the public meeting around the Secretariat. The conclusion of the three-day extravaganza today coincides with the birthday of Congress leader and former AICC president Sonia Gandhi. SDP 8



**KIRTI VARDHAN DPI**: The government today said that more than five crore fake ration cards have been identified and eliminated in the last 10 years. Addressing the media on the digital infrastructure and digital connectivity in New Delhi, Union Minister of State for Environment Kirti Vardhan Singh said that more than four crore bogus LPG connections have been eliminated across the country. The Minister added that more than seven lakh fake MGNREGA job cards have also been terminated. Further Singh said that nearly 30 lakh nonexistent beneficiaries under the Minority Affairs Ministry have been identified and eliminated while more than two thousand crore non-existent beneficiaries have been identified in the Agriculture and Farmers Welfare Ministry. NSD 10

**CPI:** CPI MLA Kunamneni Sambasiva Rao remarked that the presence of BRS Party leaders in the House would have been beneficial. Discussing the Telangana Thalli statue, he stated that it was not designed according to the desires of BRS leaders but was crafted with the input of artists, poets, and intellectuals. He

suggested that it would have been better if the opinions of MLAs were also considered. Kunamneni cautioned that history would not forget if the Telangana Thalli statue becomes a point of political contention. MIDDAY 7

**ASHA:** Tension prevailed when several ASHA workers demanding hike in remuneration, protested at Director Medical Education office campus at Koti in Hyderabad today. Earlier, a large number of ASHA workers assembled in front of the office, demanding that State government increase their salary up to 18,000 rupees as per poll promise by Congress party. An injured ASHA worker Santoshini, who was forced into a police van by authorities while protesting has been shifted to Osmania General Hospital (OGH). The injured ASHA worker is receiving medical attention from the health care workers in the emergency medical wing. Meanwhile, senior BRS party leaders visited hospital and consoled.SDP9

**PADDY:** Harvested paddy shifted to procurement centres was drenched due to unseasonal rains in a few places in Kumram Bheem Asifabad and Mancherial districts today. The average rainfall of Kumram Bheem Asifabad district was measured to be 6.9 mm while Mancherial district saw an average rainfall of 5 mm,The farmers said they would register huge losses if the government did not buy the grains and wanted the damaged paddy to be procured without citing high moisture percent and without reducing Minimum Support Price. PTC/KAF/MCL8



**PARL-ADJOURN:** Proceedings of both the Houses of Parliament were marred by multiple adjournments today over various issues. Treasury and opposition benches traded barbs over alleged bribery charges against a prominent Indian business group and alleged links of Congress leaders with a prominent US based foundation and other issues. Amid the on-going logjam, both Houses have been adjourned for the day. In the Lok Sabha, the House witnessed three adjournments. Similar scenes were witnessed in the Rajya Sabha. Heated arguments were exchanged between the Treasury and Opposition benches which led to three adjournments. Chairman Jagdeep Dhankar said that integrity and sovereignty of the country is sacred to the House. To end the logjam, the Chairman held a meeting in the afternoon with Leader of the House JP Nadda and Leader of the Opposition Mallikarjun Kharge along with floor leaders. He said, this meeting will be held tomorrow morning as well to ensure smooth functioning of the House. NSD 13

**HEADLINES**

1. The winter session of the State Legislative Assembly, which commenced today, was adjourned to December 16 after discussions on the installation of the Telangana Talli statue.
2. Chief Minister Revanth Reddy unveile the Statue of Telangana Thalli at the State Secretariat a while ago.
3. The High Court dismisses petition of Vemulawada BRS former MLA Chennamaneni Ramesh in a citizenship case and imposes fine of 30 lakh rupees.
4. Union government says more than five crore fake ration cards have been identified and eliminated in the last 10 years.

**ORDER**

ASSEMBLY –ADD ASSEMBLY – CPI – SRIDHAR BABU - STATUE -

**BREAK**

BRS – HC FINE – PREZ DAY –– KRITI VARDHAN DPI – ASHA – PADDY – PAR ADJOURN – OTHER ITEMS IF ANY…